జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 8 జూన్ 2025 పేజీలు : 10

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి




రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మను దర్శించుకుని పూజలు నిర్వహించిన మంత్రి

నూతనంగా నిర్మించిన పుట్ట మండపం ప్రారంభం

## తెలంగాణ క్యాబినెట్‌లోకి
# ముగ్గురు!?



### మునుగోడు రాజన్నకు నిరాశేనా?

మాల, మాదిగ, బిసిల నుంచి ఒక్కొక్కరికి చాన్స్

పెండింగ్ లోనే మరో మూడు మంత్రి పదవులు..!?

రేపటి వరకు రాజగోపాల్ రెడ్డికి ఛాన్స్ వస్తుందంటున్న అనుచరులు



సంస్థాన్ నారాయణపురం, జూన్ 07, (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ విస్తరణలో ముగ్గురు కొత్త వారికి మంత్రు లుగా అవకాశం లభించినట్లుగా తెలుస్తుంది. అనేక సామాజిక కోణాలను దృష్టిలో పెట్టుకొని ఆదివారం ముగ్గురు

- మిగతా8లో

## మూసి పరివాహక ప్రాంతాలకు గోదావరి జిల్లాలో అందజేయాలి

అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను ప్రభుత్వం రద్దు చేయాలి

ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



4

## ప్రజా ప్రభుత్వంలో
# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



678 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

ఇండ్ల మంజూరు పత్రాలు రానివారు ఎట్టి పరిస్థితిలో అధైర్య పడొద్దు

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

త్యాగాలకు ప్రతీక బక్రీద్

మునుగోడు రోడ్డు లో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన

ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలను కలుసుకొని, రాష్ట్ర, జిల్లా ముస్లిం ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

2



# ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**త్యాగాలకు ప్రతీక బక్రీద్**

**మునుగోడు రోడ్డు లో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన**

**ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలను కలుసుకొని, రాష్ట్ర, జిల్లా ముస్లిం ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్గొండ జూన్ 07(ప్రజాజ్యోతి ప్రతినిధి):** త్యాగాలకు ప్రతీక బక్రీద్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం ఆయన నల్గొండ జిల్లా మునుగోడు రోడ్డు లో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న ముస్లింలను కలుసుకొని, రాష్ట్ర, జిల్లా ముస్లిం ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా బక్రీద్, రంజాన్ పండుగలను ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున జరుపుకొంటారని , ఈ రెండు పండుగలు త్యాగాలకు ప్రతీకగా నిర్వహించుకోవడం మనం చూస్తున్నామని అన్నారు. బక్రీద్ సందర్భంగా అందరూ బాగుండాలని ఆయన అల్లాను ప్రార్థించారు. దేశంలోని పరిణామాలను గమనిస్తూ మత సామరస్యం పాటిస్తూ సెక్యులర్ భావాన్ని కాపాడుకుంటూ రాష్ట్ర ,జిల్లా ప్రజలు ముందుకు వెళ్లాలన్నారు. తాము ముస్లిం మైనారిటీ ప్రజల సంక్షేమానికై మొదటినుండి కృషి చేస్తున్నామని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ను కొట్లాడి కల్పించడం జరిగిందని, ఇప్పటికీ అది కొనసాగుతున్నదని అన్నారు. పేద ముస్లిం మైనారిటీ ప్రజల అభివృద్ధికి ఉపాధి, ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నామని, వారి సొంత కాళ్లపై వారు నిలబడే విధంగా చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకోవడంతో పాటు, వ్యాపార రంగంలో రాణించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, అంతేకాక పేద ముస్లింలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టామని, ఏ ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, మునుగోడు రోడ్ లో ఉన్న ఈద్గాను దశలవారీగా, అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని, ప్రతి పేదవాడికి అండగా నిలుస్తామని ఆయన తెలిపారు. నల్గొండ పట్టణంలో 34 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా దీనిని ప్రారంభించుకో బోతున్నామని, ఈ కేంద్రం ద్వారా మహిళలు టైలరింగ్ తో పాటు, ఎంబ్రాయిడరీ తదితర అన్ని రకాల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, మహిళలు, పేద వారు సొంతంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ హరిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ముస్లిం మత పెద్ద హాఫీసుద్దీన్, తదితరులు ఉన్నారు.

## దప్పు సుధాకర్ ప్రథమ వర్థంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన సాంస్కృతిక సారధి గాయకులు



**నాగారం జూన్ 07 ప్రజా జ్యోతి.** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ జానపద గాయకుడు దప్పు సుధాకర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా సమాధి వద్ద ఘన నివాళులు అర్పించి డబ్బు సుధాకర్ ఆశయాలను కొనసాగిస్తామని ఉద్యమ సాంస్కృతిక సారధి కళాకారులు పాలకుర్తి శ్రీకాంత్ అన్నాడు ఈ కార్యక్రమంలో గద్దం ఉదయ్, పాక ఉపేందర్, చిప్పలపల్లి ఉపేందర్, దున్నపోతుల చంద్రశేఖర్, చిప్పలపల్లి శివ, చిప్పలపల్లి శ్రీకాంత్, తదితరులు హాజరై సమాధి వద్ద నివాళులర్పించారు .

## సకాలంలో స్పందించిన ఖాకీలు ... నిండు ప్రాణం నిలిపారు..!

**ఆత్మహత్య కు ప్రయత్నించిన యువతని కాపాడిన పోలీసులు**



**మిర్యాలగూడ, జూన్ 07,( ప్రజాజ్యోతి ):** కుటుంబ కలహాలతో విరక్తి చెందిన ఓ యువతి.. రైలు కిందపడి ఆత్మహత్య చేసుకునేందుకు సన్నద్ధమయ్యింది... గమనించిన గుర్తుతెలియని వ్యక్తి 100 కాల్ కు సమాచారం అందించారు... వెంటనే స్పందించిన పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని... మరు క్షణం లో రైలు కింద పడబోయిన యువతిని కాపాడి నిండు ప్రాణాలు నిలిపారు... పోలీసులు స్పందించిన తీరుకు పట్టణ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు... ఈ సంఘటన బక్రీద్ పర్వదినం శనివారం నాడు మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. పట్టణంలోని చైతన్య నగర్ కు చెందిన రమావత్ శ్రీలత టైలర్ గా పనిచేస్తుంది. కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపంతో ఆత్మహత్య చేసుకునేందుకు రైల్వే స్టేషన్ సమీపానికి చేరుకొని పట్టాలెక్కింది. గమనించిన కొందరు అత్యవసరంగా 100 కాల్ కు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన టూ టౌన్ స్టేషన్ కి చెందిన హెడ్ కానిస్టేబుల్ జి.నాగరాజు, కానిస్టేబుల్ ధనంజయ హుటాహుటిన ట్రాక్ వద్దకు చేరుకొని ఆమెను పక్కకు తీసుకువచ్చారు. అదే సమయంలో జన్మభూమి ఎక్స్ప్రెస్ రావడంతో త్రుటిలో ప్రాణాపాయం తప్పినట్లు అయింది. ఆత్మహత్య ప్రయత్నం చేయటం తప్పని సదరు యువతకి కౌన్సిలింగ్ ఇచ్చి, వారి బంధువులను పిలిపించి అప్పగించారు. సకాలంలో స్పందించి నిండు ప్రాణం నిలిపిన పోలీసుల తీరును పట్టణ ప్రజలు హర్షిస్తూ అభినందనలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అడ్డగూడూర్ జూన్ 7( ప్రజా జ్యోతి)** అడ్డగూడూర్ మండల పరిధిలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో పనుమటి సురేష్ భార్య మీనా ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వళ్ళంభట్ల రవీందర్ రావు, పనుమటి బిక్షం, ఆంజనేయులు, చంటి,ప్రవీణ్, జగన్, పున్నయ్య ఉన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

**కోదాడలో ఘనంగా బక్రీద్ వేడుకలు**

**ఈద్గాలో సామూహిక ప్రార్థనలు**

**ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన పలు రాజకీయ పక్షాల నాయకులు**



**కోదాడ టౌన్ ,జూన్ 7 ( ప్రజా జ్యోతి):** త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ రషాది అన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మాట్లాడారు. బక్రీద్ పండుగ ప్రవక్త ఇబ్రహీం భక్తి భావాన్ని విశ్వాసాన్ని త్యాగ భవనాలను సమాజానికి ప్రబోధిస్తుందన్నారు. ఈ పండుగ రోజున అల్లాకు ఇష్టమైన ఆచారం ఖుర్బానీ ఇవ్వడం అన్నారు. పండుగలోని పరమార్థం జంతువులను బలివడమే కాదని హృదయంలోని స్వార్థం అహంకారం భౌతిక ఆసక్తులను త్యాగం చేసి అల్లాకు దగ్గరవడమే అన్నారు. స్తోమత ఉన్న ప్రతి ముస్లిం తన సంపాదనలో కొంత త్యాగం చేసి పేదల ఆకలి తీర్చడం మానవత్వాన్ని వెలుగులోకి తేవడమే అన్నారు. సామూహిక ప్రార్థన అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని సోదర భావాలు వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు బక్రీద్ సందర్భంగా పలు రాజకీయ పక్షాల నాయకులు ఈదుగా వద్ద ముస్లిం సోదరులకు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సాలార్జంగ్ పేట 9వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ మదర్ సాహెబ్ సామూహిక ప్రార్థనల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు షేక్ మదర్ సాహెబ్, షమ్మీ,ఖాజా, బాగ్దాద్, బాజాన్, అలీ భాయ్, ముస్తఫా, మజహార్, సాదిక్, తది తరులు ఉన్నారు.

# జనరల్ బాడీ తీర్మానం మేరకే క్లబ్ కొత్త భవనం బహిరంగ వేలం

**బిల్డింగ్ అమ్మకం కమిటీ పాలకవర్గం నిర్ణయం మేరకు అమ్మకం ప్రతిపాదనలు జరుగుతున్నాయి**

**ఒక సామాజిక వర్గం కు భవనం కట్టబెట్టే ప్రయత్నం జరుగుతుందనేది అవాస్తవం**

**బహిరంగ వేలంలో ఎవరైనా పొందవచ్చు**

**పబ్లిక్ క్లబ్ బహిరంగ వేలంపై కొందరు చేస్తున్న ఆరోపణలు అవాస్తవం**

**చట్టపరిధికి లోబడే క్లబ్ భవనం అమ్మకం క్లబ్ కార్యకలాపాలు**

**పాలకవర్గ తీర్మానం మేరకు క్లబ్ బహిరంగ వేలం నేడు కొనసాగుతుంది**

**కోదాడ టౌన్ ,జూన్ 7 (ప్రజా జ్యోతి):** జనరల్ బాడీ తీర్మానం మేరకే పబ్లిక్ క్లబ్ కొత్త భవనం బహిరంగ వేలం నిర్ణయం తీసుకున్నామని కోదాడ పబ్లిక్ క్లబ్ కార్యదర్శి బొల్లు రాంబాబు అన్నారు. శనివారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భవనం బహిరంగ వేలం పై కొందరు చేస్తున్న ఆరోపణలు అవాస్తవం అని వారి ఆరోపణలు ఖండించారు. భవనం అమ్మకానికి సంబంధించి అన్ని సామాజిక వర్గాలతో కూడిన కమిటీని వేయడం జరిగిందన్నారు. ఒక సామాజిక వర్గం వారికి భవనం కట్టబెట్టే ప్రయత్నం జరుగుతుందనేది అవాస్తవం అని బహిరంగ వేలంలో ఎవరు ఎక్కువ చెల్లిస్తే నిబంధనల ప్రకారం కమిటీ వారికి అప్పగిస్తుంది అన్నారు. చట్ట పరిధికి లోబడి క్లబ్ భవనం అమ్మకం కార్యకలాపాలు జరుగుతున్నాయన్నారు. క్లబ్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు అమెరికాలో ఉన్న వారి సంప్రదింపులతోనే



బహిరంగ వేలం ప్రక్రియ జరుగుతుంది అన్నారు. పాలకవర్గం అమ్మకం కమిటీల నిర్ణయం మేరకు నేడు ఆదివారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. బహిరంగ వేలంలో నిబంధనల ప్రకారం ఎవరైనా పాల్గొనవచ్చు అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ సెక్రటరీ చింతలపాటి శేఖర్, కార్యవర్గ సభ్యులు గుండపునేని వేణు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నగూడెంలో బొడ్రాయి ప్రతిష్ట పూజలు




**నిడమనూరు, జూన్ 07(ప్రజాజ్యోతి):** మండలంలోని రాజన్నగూడెం గ్రామంలో ఆదివారం బొడ్రాయి ప్రతిష్టించనున్నారు. శుక్రవారం, శనివారం రోజులుగా ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహిస్తున్నారు. శనివారం పలువురు దంపతులు దేవతవిగ్రహాలకు, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. బొడ్రాయి(నాభిశిల) ప్రతిష్ఠతో పాటు గ్రామంలో మహాకాళీ, మహాలక్ష్మీ, మహాసరస్వత్మిక శ్రీ శీతల దుర్గా పరమేశ్వరి, ఆదిత్యాది నవగ్రహ, దాసాంజనేయ, ముత్యాల పరమేశ్వరి, కోటమైసమ్మ, ఈదమ్మఅమ్మవార్ల , శ్రీ సీతారామచంద్ర స్వామివార్ల విమాన కలశ, సుదర్శన చక్ర పునఃప్రతిష్టాన అమ్మవార్ల ప్రతిష్ట విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలకు ఊరేగింపు నిర్వహించి జలాభిషేకాలు నిర్వహించారు. పూజ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ ముంగిజ్యోతి శివమారయ్య, మండలి చినలింగయ్య, మజ్జిగపు దయాకర్ రెడ్డి, ఉమ్మడి వెంకట్ రెడ్డి,నాగిరెడ్డి, రామకృష్ణ, మండలి పుల్లయ్య వినోద్, మండలి నాగేందర్, సత్యనారాయణ, ఉమ్మడి వెంకట్ రెడ్డి, మజ్జిగ నాగిరెడ్డి, బొడ్డు రవి, శ్రీనివాస్, ప్రభాకర్, రాముడు, పురోహితులు కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి,మారవజుల శ్రీనివాస్ శర్మ, మోహన్ శర్మ, ,తదితరులు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవినీతి

**, అవకతవకల పై బీజేపీ ఫిర్యాదు**



**నాంపల్లి,జూన్,07(ప్రజాజ్యోతి):** మునుగోడు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో జరిగిన అవినీతి, అక్రమాలపై బీజేవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని శనివారం రాష్ట్ర కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్థికంగా స్థిరంగా ఉన్న వారికి ఇండ్లు మంజూరు కావడం, నిజమైన నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందలేదన్నారు. అందుకు మంత్రి స్పందించి ఈ అంశాన్ని దృష్టిలోకి తీసుకుని తక్షణమే విచారణ జరిపిస్తామని, దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బీజేపీ పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు.ఇలాంటి పథకాల్లో నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగాలన్నది బీజేపీ నిబద్ధత అని ఆయన పేర్కొన్నారు.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా ఇండ్లు మంజూరు అయ్యేలా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి సోషల్ మీడియా నాయకులు నకిరేకంటి రఘు గౌడ్, సాయి, కర్నాటి శివ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మను దర్శించుకుని పూజలు నిర్వహించిన మంత్రి**

**నూతనంగా నిర్మించిన పుట్ట మండపం ప్రారంభం**

**కనగల్ జూన్ 7 (ప్రజా జ్యోతి)** ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులు జిల్లా ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అమ్మవారిని ప్రార్థించారు.శనివారం ఆయన నల్గొండ జిల్లా కనగల్ మండలం, ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి పుట్ట మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లా ప్రజలు ఎల్లప్పుడు సుఖః శాంతులతో, పాడిపంటలతో వర్ధిల్లాలని ,ప్రజలు అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు పొంది ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. అమ్మవారి దేవాలయ అభివృద్ధితోపాటు, ధర్వేశిపురం, కనగల్లు అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని అన్నారు.



ధర్వేశిపురం లో ప్రత్యేకించి సిసి రోడ్ల నిర్మాణం, సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ , ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు నల్గొండ తో పాటు, చుట్టుపక్కల జిల్లాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో వస్తున్నారని ,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దశలవారిగా దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, మాజీ జడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సర్కారు బడి పిలుస్తుంది

**సర్కారు బడిలో ఉన్నతమైన విద్య**



**అనంతగిరి, జూన్, 07(ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బడిబాటలో భాగంగా అనంతగిరి మండలం కొత్తగూడెంలో జరిగిన బడిబాట కార్యక్రమంలో మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు ప్రభుత్వ పాఠశాలలో వసతులు అనగా మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతలు యూనిఫామ్, డిజిటల్ విద్యా బోధనలను ఉపయోగించుకోవాలని మరియు ప్రభుత్వ పాఠశాలల్లో ని విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని తల్లిదండ్రులకు విద్యార్థులకు తెలియజేసినారు ఈ సందర్భంగా కొత్తగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ గొండ్రియాల ఉపాధ్యాయులు ఎల్లయ్య, లక్ష్మీనరసయ్య, ఉపేంద్ర ,విజయ్ ,వేణు, వెంకటరత్నం ,శ్రీధర్, నాగేశ్వరరావు మరియు కొత్తగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యుడు బి ఆర్ కే రెడ్డి అంగన్వాడీ టీచర్లు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# యోగ చేయండి ఆరోగ్యంగా ఉండండి

**హెూమియో డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తయ్యభ కౌసర్**




**నల్గొండ జూన్ 7 (ప్రజా జ్యోతి)** ఇంటింటికి యోగ ప్రచారం అందరూ యోగ ప్రతిరోజు చేసి ఆనందంగా ఉండాలని చాలా హెూమియో డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తయ్యభ కౌసర్ అన్నారు. అంతర్జాతీయ 11వ యోగ మాస ఉత్సవాల్లో శనివారం చిట్యాల లోని ముత్యాలమ్మ గూడెం శివనేనిగూడెం రోడ్డు శివాజీ నగర్ పెద్దబావి గూడలలో ఇంటింటికి, గడపగడపకు యోగ ప్రచారం ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని యోగ పట్ల ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడుతూ.. ఆరోగ్యానికి మించిన ఆనందం ఏది లేదని అందుకు ప్రతిరోజు యోగ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ సరిత, యోగా ఇన్స్ట్రక్టర్లు కేబీ ప్రసాద్, వైష్ణ వి, ఆశ వర్కర్ లు జయమ్మ, కవిత, సైదమ్మ ,శైలజ గీత, రజిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

# వికసిత కృషి సంకల్ప అభియాన్ ద్వారా భూసార పరీక్షలపై అవగాహన

**అనంతగిరి, జూన్, 07(ప్రజా జ్యోతి)** అనంతగిరి మండలంలోని రైతువేదికలో వికసిత కృషి సంకల్ప అభియాన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించి నూతన వ్యవసాయ పద్ధతులపై దృష్టి సాధించాలని రైతులు శాస్త్రీయంగా వ్యవసాయం చేస్తే ఆదాయాలు పెరుగుతాయని నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు పంటలు సాగు చేసుకోవాలని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ గోబినాథ్ కే . వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ తెలిపారు. రైతులకు రాపిడ్ మినీ సాయిల్ టెస్ట్ కిట్ ద్వారా మట్టిని పరీక్షించి రైతులకు పోషక లభ్యతను వివరించారు. శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో ఉంచుకుని పంటల సాగులో సుస్థిరమైన పద్ధతులు, శాస్త్రీయతపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యం, వనరుల నిర్వహణను మెరుగు పరచడంపై రైతులు దృష్టి సారించాలన్నారు. రసాయన ఎరువుల పై ఖర్చు తగ్గించి, సేంద్రియ వ్యవసాయం వైపుకు రైతులు మళ్ళాలని అన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై, వరిలో చీడపీడల యాజమాన్యంపై శిక్షణ కావాలి అని రైతులు కోరారు. పంట మార్పిడి అవశ్యకత, వేసవి దుక్కులు వల్ల కలిగే లాభాలు, సమగ్ర వ్యవసాయ విధా నాల ద్వారా అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. కే.వి.కే నందు లభించే వివిధ కూరగాయల, పండ్ల మొక్కల గురించి వివరించారు. వివిధ రకాల జీవన ఎరువుల వాడటం వలన ఉపయోగం, తెలిపారు. ఎరువుల సమతుల్య వాడకం, చెరువు మట్టి తోలడం వలన ఉపయోగాలు, పచ్చిరొట్టల పంట ఆవశ్యకత,తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వివిధ పంటలలో విత్తనోత్పత్తి లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంటల సాగులో ప్రధానంగా వరి, పత్తి ఇతర పంటల విత్తన ఎంపిక లో మెళకువలు, కొనుగోలు సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు వివరించారు. వరి సాగులో వెదజల్లే పద్ధతి ద్వారా రైతుల పెట్టుబడి తగ్గించి దిగుబడి పొందవచ్చు అని దాని వల్ల అధిక లాభాలు కలుగుతాయని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ గోబీనాథ్ కే . వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్, మరియు ఫీల్ ఆఫీసర్ సంతోష్ పాల్గొన్నారు





## త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ

**ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**

**దశలవారీగా ఈద్గా అభివృద్ధి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి**

**బక్రీద్ వేడుకలో పాల్గొని ముస్లిం మైనారిటీలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి**



**నల్లగొండ జూన్ 7 (ప్రజా జ్యోతి)** త్యాగాలకు ప్రతీక బక్రీద్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న ముస్లింలను కలుసుకొని రాష్ట్ర, జిల్లా ముస్లిం ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా బక్రీద్, రంజాన్ పండుగలను ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున జరుపుకొంటారని , ఈ రెండు పండుగలు త్యాగాలకు ప్రతీకగా నిర్వహించుకోవడం మనం చూస్తున్నామని అన్నారు. బక్రీద్ సందర్భంగా అందరూ బాగుండాలని ఆయన అల్లాను ప్రార్థించారు. దేశంలోని పరిణామాలను గమనిస్తూ మతసామరస్యం పాటిస్తూ సెక్యులర్ భావాన్ని కాపాడుకుంటూ రాష్ట్ర ,జిల్లా ప్రజలు ముందుకు వెళ్లాలన్నారు.తాము ముస్లిం మైనారిటీ ప్రజల సంక్షేమానికై మొదటినుండి కృషి చేస్తున్నామని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ను కొట్లాడి కల్పించడం జరిగిందని, ఇప్పటికీ అది కొనసాగుతున్నదని అన్నారు. పేద ముస్లిం మైనారిటీ ప్రజల అభివృద్ధికి ఉపాధి, ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నామని, వారి సొంత కాళ్లపై వారు నిలబడే విధంగా చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకోవడంతో పాటు, వ్యాపార రంగంలో రాణించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, అంతేకాక పేద ముస్లింలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఏ ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మునుగోడు రోడ్ లో ఉన్న ఈద్గాను దశలవారీగా, అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. నల్గొండ పట్టణంలో 34 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా దీనిని ప్రారంభించుకోబో తున్నామని పేర్కొన్నారు.ఈ కేంద్రం ద్వారా మహిళలు టైలరింగ్ తో పాటు, ఎంబ్రాయిడరీ తదితర అన్ని రకాల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.మహిళలు, పేద వారు సొంతంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ హరిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, ముస్లిం మత పెద్ద మౌలానా ఎహసాన్ ఉద్దీన్, ఈద్గా కమిటీ చైర్మన్ డాక్టర్ హాఫీజ్ ఖాన్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఇంతియాజ్ హుస్సేన్, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా బక్రీద్ వేడుకలు



**భూదాన్ పోచంపల్లి, జూన్ 07 (ప్రజాజ్యోతి)** పట్టణ కేంద్రంలో బక్రీద్ (ఈద్-ఉల్. ఆదా) పర్వదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక నమాజు నిర్వహించారు. మేకలను కుర్బానీ (బలిధానం) ఇచ్చి పేద ముస్లింలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మదీనా మసీదు ఇమామ్ అబ్దుల్ సమద్ ముఫ్తి, మసీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం అలీ, మహమ్మద్ షరీఫ్, మహమ్మద్ అలీ పుల్లా, సయ్యద్ సాదిక్, సయ్యద్ అజ్జు, మహమ్మద్ జహంగీర్, సయ్యద్ ఏజాస్, మహమ్మద్ రసూల్, ఉమర్, సయ్యద్ అబ్బాస్, నదీమ్, అన్వార్, జమీల్, అక్బర్, హైమద్, షేక్ జహంగీర్, వహీద్, మోహిన్, హాసన్,జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఏఐ గ్రూపులో అడ్మిషన్లు ప్రారంభం

**దోస్త్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ కోర్సులో ప్రవేశాలు**

**ఎంజీ యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాల్లో మొదటిసారిగా ఏఐ కోర్సు**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 07(ప్రజాజ్యోతి):**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫస్టియర్ బీఎస్సీ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్) గ్రూపులో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్,కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో ప్రవేశాలకై నిర్వహించే దోస్త్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ కోర్సులో సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాల్లో మొదటిసారిగా తమ కళాశాలలో డిగ్రీలో ఏఐ కోర్సు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు.నేటితో దోస్త్ సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్, రేపటితో వెబ్ ఆప్షన్ ముగియనున్నట్లు తెలిపారు.భవిష్యత్ లో ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ కోర్సులో అడ్మిషన్ కావాలనుకునే విద్యార్థులు దోస్త్ సెకండ్ ఫేజ్, థర్డ్ ఫేజ్ లలో వెబ్ ఆప్షన్లలో తమ కళాశాలను ఎంపిక చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు కళాశాలలో నేరుగా గానీ లేదా సెల్ నెంబర్స్ 99514 17784, 95534 34186 లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**




**సూర్యాపేట టౌన్,జూన్ 07(ప్రజాజ్యోతి):** జూన్ 10,11,12 తేదీలలో హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులకు మూడు రోజులపాటు రాజకీయ చైతన్యం కలిగించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రజలపై పెనుభారం మోపుతుందన్నారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న మావోయిస్టులను హతం చేస్తుందన్నారు. చర్చలకు సిద్ధమని చెప్పిన వినకుండా నరమేధాన్ని చేస్తుందన్నారు. మరోపక్క పాకిస్తాన్ తో చర్చలు జరుపుతూ కాల్పుల విరమణ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరోపక్క ఈ దేశ పౌరులైన మావోయిస్టుల పై మారణ హోమం సిద్ధించి 10 సంవత్సరాలు అవుతున్న భౌగోళిక తెలంగాణగా మాత్రమే అవతరించిందన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఉపాధి నేటికీ తెలంగాణ ప్రజలకు అందలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ శిక్షణ తరగతులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం తదితరులు హాజరవుతున్నారని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులునెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

**ముస్లింలకు ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి శుభాకాంక్షలు**

**ఐక్యమత్యంగా పండుగ జరుపుకోవాలి**



**హాలియా,జూన్7(ప్రజా జ్యోతి)** : త్యాగానికి ప్రతీక ఈద్ – ఉల్ – అదా(బక్రీద్) పర్వదినం అని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. శనివారం హాలియా పట్టణంలో బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులను సాధారణంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు బక్రీద్ పండగ ప్రత్యేకగా నిలుస్తుందని అన్నారు. శాంతి,కరుణ,సామరస్యం, ఐక్యమత్యం, సహనం, సోదర భావం స్పూర్తితో ఈ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించేందుకు బక్రీద్ ఇస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, నిడమనూర్ మాజీ మార్కెట్ చైర్మన్ చంద్రారెడ్డి, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్, షేక్ అన్వరుద్దీన్, మహమ్మద్ బాబుద్దీన్, షేక్ నసీరుద్దీన్, షేక్ గౌస్, గడ్డం రమణయ్య, నేర్మటి వెంకటరెడ్డి, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు..



**హాలియా,జూన్7(ప్రజా జ్యోతి )** బీ హాలియా పట్టణంలో బక్రీద్ పండుగ వేడుకలు ముస్లింలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ కాలేజ్ సమీపంలో ఉన్న ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఈద్గాలో సామూహిక ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగని పేర్కొన్నారు. సోదర బావం స్పూర్తితో పండుగ జరుపుకోవాలని సూచించారు. ముస్లింల స్మశాన వాటిక (ఖబరస్తాన్) ను ఏర్పాటు చేసుకునేందుకు తన వంతుగా లక్ష రూపాయలు బహుమానం ప్రకటించారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పాండురంగారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్,షేక్ అన్వరుద్దీన్, మహమ్మద్ బాబుద్దీన్, షేక్ లల్లు ఫసియుద్దీన్, నసీరుద్దీన్, షేక్ అజీమ్, షేక్ గౌస్,షేక్ మహమూద్, మహమ్మద్ జాహేద్, రషీద్, ముతహర్, షకీల్, బుర్రి రామ్ రెడ్డి, షేక్ కరీం తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం

**లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**



**మిర్యాలగూడ, జూన్ 07,(ప్రజాజ్యోతి):** పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు అండగా ఉంటాయన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయం లో నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సుమారు మూడువందల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అన్ని పథకాలను అమలు చేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చినప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనరులను ఉపయోగించుకొని ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు కాకునూరి బసవయ్య గౌడ్, గుండు నరేందర్ గౌడ్, గోదాల జానకిరామ్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, జావీద్,షేక్ అజార్, పందిరి అనిత, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలి .

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్**




**మునగాల జూన్ 07 ప్రజా జ్యోతి):–** సిపిఐ పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించి ఆదరించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కార్యాలయంలో కంప్యూటర్ ప్రింటర్ను మునగాల సిపిఐ మండల కార్యదర్శి చిలంచర్ల ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా గన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ చేయూత అందివ్వాలని కోరారు. అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందారని అన్నారు. సిపిఐ పార్టీ నిరంతరం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్మిక సభ్యులు రాములు శ్యామల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## త్యాగానికి ప్రతికగా జరుపుకునేదే బక్రీద్.



**మునగాల జూన్ 7 (ప్రజా జ్యోతి):–** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. బక్రీద్ పండగ అంటే ప్రవక్త ఇబ్రహీం భక్తి భావాన్ని విశ్వాసాన్ని సమాజానికి ప్రబోధిస్తుందని, ఈ పండుగ రోజున అల్లాకు ఇష్టమైన ఆచారం కుర్బానీ ఇవ్వడం అనీ, ఈ పండుగలోని పరమార్థం జంతువులను బలివ్వడమే కాదని, హృదయంలోని స్వార్థం, అహంకారం, భౌతిక ఆసక్తులను త్యాగం చేసి అల్లాకు దగ్గరవడమే అని, స్తోమత ఉన్న ప్రతి ముస్లిం తన సంపాదనలో కొంత త్యాగం చేసి పేదల ఆకలి తీర్చడం మానవత్వానికి వెలుగులోకి తేవడమే అని ,వీటన్నిటికీ ప్రతికగా బక్రీదు పండుగను జరుపుకుంటామని ముస్లిం సోదరులు అన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులు ఒకరికొకరు బక్రీద్ శు భాకాంక్షలు తెలుపుకున్నారు.

## శ్రీ కనకదుర్గ ట్రాక్టర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**చిట్యాల జూన్ 07(ప్రజా జ్యోతి)**బీ నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలో శ్రీ కనకదుర్గ ట్రాక్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శనివారం ఎన్నుకున్నారు ఇందులో భాగంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఆగు నర్సింహా, ఉపాధ్యక్షులు కొమిడాల మహేందర్ రెడ్డి, ఆలకుంట్ల దుర్గయ్య, కోశాధికారి ఆగు లింగస్వామి, కార్యదర్శి కోనేటి శ్రీరాములు, సూపర్ వైజర్ సాగర్ల పవన్, గౌరవ అధ్యక్షులుగా కోనేటి క్రిష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ ట్రాక్టర్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. నూతన కార్యవర్గానికి పలువురు శు భాకాంక్షలు తెలిపారు.

# మూసి పరివాహక ప్రాంతాలకు గోదావరి జిల్లాలో అందజేయాలి

**అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులను ప్రభుత్వం రద్దు చేయాలి**

**ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**చిట్యాల జూన్ 07(ప్రజా జ్యోతి)బీ** మూసి నీటి కాలుష్య ప్రక్షాళన చేసి, ఆ పరివాహక ప్రాంతానికి గోదావరి జలాలను అందించాలని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో శనివారం స్థానిక కా ,మేకల లింగయ్య స్మారక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరు నియోజ కవర్గం లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో ఆరునూరైనా మూసి ప్రక్షాళన పూర్తి చేస్తామని హామీ ఇచ్చినా,మూసి ప్రక్షాళన కోసం 1,50,000 కోట్ల రూపాయలు కేటాయించి, మూసీ సుందరీకరణ పనుల పేరుతో కాంట్రాక్టర్లకు లాభం చేసే విధంగా కాకుండా కాలుష్యము నివారణకు కృషి చేసి,మూసి ప్రవాహక ప్రాంతాలకు గోదావరి జలాలను అందించాలని కోరారు.రామన్నపేట లో అధానీ గ్రూప్ వారు చేపట్టే అంబుజా సిమెంట్ కంపెనీ విషయం లో ఆ మండలం తో పాటు చిట్యాల మండల ప్రజలు ప్రజాభిప్రాయ సేకరణ మీటింగ్ లో ముక్త కంఠంతో వ్యతిరేకించి, నిరసనలు వ్యక్తం చేస్తే ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి ప్రకటనలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని రూ4000/, ప్రతి మహిళ కు నెలకు రూ,2500/- లు ఇవ్వలేదని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను ఎలా చేస్తారని ఎద్దేవా



చేశారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను పూర్తి చేయాలని అలాగే ఇండ్లు,ఇళ్ల స్థలాలు మంజూరు పనులు వేగవంతం చేయాలని కోరారు.యస్ యల్ బి సి ప్రమాదం తో సొరంగం పనులు పెండింగ్ లోకి నెట్టి వేయబడినాయని విమర్శించారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల పార్టీ నాయకులు ఐతరాజు యాదయ్య, బొబ్బిలి సుధాకర్ రెడ్డి,జిట్ట స్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డెయిరీ చైర్మన్ గా బూర్గుల సైదులు ఏకగ్రీవం



**నాగారం జూన్ 07 ప్రజా జ్యోతి.** మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, ఆశీర్వాదంతో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ చింతారెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయ సహకారంతో ఆశీస్సులతో మదర్ డెయిరీ చైర్మన్ గా బూర్గుల ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శనివారం మదర్ డైయిరీ ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నూతనంగా ఛైర్మన్ గా ఎన్నికైన బూర్గుల సైదులు మాట్లాడుతు నాఎన్నికకు సహకరించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మరియు చింతారెడ్డి రాజాగోపాల్ రెడ్డి లకు కృతజ్ఞల్ తెలిపారు. డైరెక్టర్లుగా కొమ్ము సునీత, వంగూరి సంజీవ, తీగుళ్ళ యాదగిరి, బుంగ ఇమ్మి, కొమ్ము లింగుస్వామి, కన్నెబోయిన రాములు, గుండు సతయ్య, కన్నెబోయిన మహేష్, కొరివి ఉపేందర్ లు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పేరాల పూలమ్మ, మాజీ ఉపసర్పంచ్ పేరాల వెంకన్న, మాజీ చెర్మెన్ తీగుళ్ళ వెంకన్న, వంగూరి నాగార్జున, కన్నెబొయిన రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా భారత్ ను నిలిపిన మోడీ


**: కాసం వెంకటేశ్వర్లు**



**చిట్యాల జూన్ 07(ప్రజా జ్యోతి)బీ** ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా భారతదేశాన్ని నిలబెట్టిన నాయకుడు నరేంద్ర మోడీ అని బిజెపి రాష్ట్రం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో శనివారం నాడు బిజెపి పట్టణాధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాసం హాజరై మొక్కను నాటి మాట్లాడుతూ 11 సంవత్సరాల పరిపాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ అభివృద్ధి దిశగా భారతదేశాన్ని నడిపిస్తున్న నాయకుడు మోడీ అని అన్నారు 11 సంవత్సరాల గుర్తుగా ప్రతి బూతులు ప్రతి మండల పట్టణ కేంద్రాలలో బిజెపి నాయకులు కార్యకర్తలు 11 మొక్కలు నాటాలని మోడీ పిలుపుమేరకు ప్రపంచ పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాస శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్, బుడిగే అశోక్, పోట్లపల్లి నరసింహ గౌడ్,బండా మధుకర్ రెడ్డి, పల్స శ్రీనివాస్,పబ్బు వెంకన్న,జయారపు రామకృష్ణ,భానుక ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు






**- 678 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ**

**- ఇండ్ల మంజూరు పత్రాలు రానివారు ఎట్టి పరిస్థితిలో అధైర్య పడొద్దు**

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, జూన్ 07 (ప్రజాజ్యోతి)** ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో పట్టణ మరియు మండలానికి చెందిన 678 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ పథకంతో పేదల సొంతింటి కల నెరవేర్చేందుకే ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పథకం ప్రవేశపెట్టిందని అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని పది ఏండ్లు అధికారంలో ఉండి ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా ఇయ్యలేదని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పథకాలు అమలు చేస్తు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుందని అన్నారు. ప్రజా పాలనలో మహిళలకు పెద్దపీట వేసారని మహిళా సాధికారత లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఇండ్ల మంజూరు పత్రాలు రానివారు ఎట్టి పరిస్థితిలో అధైర్య పడొద్దు అని తప్పకుండా విడతలుగా అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీఓ భాస్కర్ మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి ఆర్ఐ వెంకట్ రెడ్డి అధికారులు కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్ సామ మధుసూదన్ రెడ్డి కళ్లెం రాఘవరెడ్డి సామ మోహన్ రెడ్డి మర్రి నర్సింహారెడ్డి పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ తడక రమేష్ కొట్టం కరుణాకర్ రెడ్డి గునిగంటి రమేష్ గౌడ్ గోరంటీ శ్రీనివాస్ రెడ్డి అనిరెడ్డి జగన్ రెడ్డి తోట శ్రీనివాస్ దాసరి నర్సింహ కాంగ్రెస్ శ్రేణులు లబ్ధిదారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబులెన్స్ సేవలందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తడక వెంకటేష్**



**భూదాన్ పోచంపల్లి, జూన్ 07 (ప్రజా జ్యోతి)** మండల ప్రజలకు అత్యవసర సమయంలో అంబులెన్స్ సౌకర్యం లేక గత ప్రభుత్వాలు పట్టించుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నేడు ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అలాగే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో పోచం పల్లి ప్రజలకు అంబులెన్స్ సేవలు అందడం జరిగిందని హర్షం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి కాసుల అంజయ్య మర్రి నర్సింహారెడ్డి భారత లవకుమార్ గునిగంటి రమేష్ గౌడ్ సామ మోహన్ రెడ్డి అనిరెడ్డి జగన్ రెడ్డి తోట శ్రీనివాస్ బందారు ప్రకాష్ రెడ్డి కొండమడుగు ఎల్లస్వామి బుద్ధ యాదగిరి కుక్క బాలనర్సింహ తదితరులు పాల్గొన్నారు.


# త్యాగానికి ప్రతీక ఈద్ - ఉల్ - ఆదా(బక్రీద్)



**నిడమానూరు ,జూన్ 07 (ప్రజాజ్యోతి):**త్యాగానికి ప్రతీక ఈద్ - ఉల్ - ఆదా(బక్రీద్) నిడమానూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్గా ప్రాంతంలో ఈదుల్ -ఏ -అదా బక్రీద్ పర్వదం సందర్భంగా నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ముస్లిం సోదర సోదరిమణులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. వీరితో పాటు ఏజిపి చిన్న వీరయ్య ,మెరుగు మధు, ప్రభాకర్, చోటే, అక్బర్, జానీ,రహీం, తదితరులు పాల్గొన్నారు .

# చండూర్ లో ఘనంగా బక్రీద్ వేడుకలు

**చండూరు జూన్ 7 (ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా చండూరు పట్టణంలోని శనివారం బక్రీదు పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం మత గురువు ముజాహిద్ మాట్లాడుతూ విశ్వాసానికి, కరుణ, ఐక్యతకు ప్రతీక బక్రీద్ పండుగ అని, ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ త్యాగ నిరతికి, ధర్మ నిబద్ధతకి ప్రతీక ,అని ఆయన అన్నారు.అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో బక్రీద్ పండుగ



జరుపుకున్నారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు చండూరు పోలీస్ సిబ్బంది ముస్లిం సోదరుల ను కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ



కార్యక్రమంలో కమ్రుద్దీన్ ,కరెంట్ షరీఫ్, ఏజాస్, జావేద్, నిరంజన్ అలీ,సాదక్,షజ్జు పాష ,ఖలీల్,ముజ్జు, జిన్నా,లతీఫ్, రహీం బాబా, హైమద్, జమీల్, వహీద్ , అజీమ్,బెల్లంకొండ శేఖర్, మాస కృష్ణ, విజయ్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి బక్రీద్ ప్రతీక

: మాజీ ఎంపీపీ



**కోదాడ టౌన్, జూన్ 7 (ప్రజా జ్యోతి):** భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని కోదాడ మాజీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శనివారం ఆమె నివాసంలో శు భాకాంక్షలు తెలిపారు. ప్రశాంత వాతావరణంలోబక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో చోటు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో తమ తొలి ప్రీమియం కిడ్స్ ఎథ్నిక్ వేర్ బ్రాండ్, స్టోర్ ప్రారంభం

**హైదరాబాద్ :** పిల్లల కోసం రాజసంగా, సంప్రదాయంతో కూడిన డిజైన్‌లను అందించే పి ఓ ఎస్ కో బ్రాండ్, తమ తొలి తెలంగాణ స్టోర్‌ను హైదరాబాద్,బంజారా హిల్స్‌లోని జివికె మాల్‌లో ప్రారంభించింది.పూజా బిహాని కనోరియా (ఎండీఐ గురుగావ్ నుండి మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్) మరియు సలొని గుప్తా బిహాని (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ? నిఫ్ట్ అలుమ్నా) కలిసి ప్రారంభించిన ఈ బ్రాండ్ ఇప్పుడు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. సలొని గుప్తా హైదరాబాదీ కానీ పెళ్లి తర్వాత కోల్కతాకు మకాం మార్చుకుంది

## ఇందిరమ్మ ఇండ్లలో అనర్హులను తొలగించి అర్హులకు మాత్రమే ఇవ్వాలని బీజేపీ డిమాండ్

**చండూర్ జూన్ 7 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ చండూరు మున్సిపల్ మండల శాఖల ఆధ్వర్యంలో స్థానిక శీలా అనసూయ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన చండూరు కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లల్లో అర్హులైన పేద ప్రజలకు కాకుండా కాంగ్రెస్ నాయకులు వారి ఇష్టారీతిన అనర్హులకు ఇండ్లు పెట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిస్టులను మరలా రీ వెరిఫై చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలని లేనిచో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో బీజేపీ నాయకులు గత పదకొండు సంవత్సరాలుగా నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు వదిలే ప్రసక్తి లేదని తెలిపారు. -ఈ కార్యక్రమంలో మండల మున్సిపల్ అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,పందుల సత్యం గౌడ్, రాష్ట్ర ఓబిసి మోర్చ అధికార ప్రతినిధి కోమటి




వీరేశం, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, భూతరాజు శ్రీహరి, జిల్లా నాయకులు ఇరిగి ఆంజనేయులు, పార్టీ ప్రధాన కార్యదర్శులు పడసనబోయిన శ్రీను, భూతరాజు స్వామి, సోమ శంకర్, ఆవుల అశోక్ యాదవ్, పార్టీ ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, జెట్టి యాదయ్య, నలపరాజు యాదగిరి, చెనగాని శేఖర, పల్లెగోని చంద్రమౌళి, పార్టీ కార్యదర్శి దాసరి శంకర్, ఇరిగి శివ, బూతురాజు వేణు, కోశాధికారి మంచుకొండ సాగర్, నల్ల శ్రీను, కార్యవర్గ సభ్యులు మర్ల రమేష్, గుండెల యాదగిరి, దాసరి సైదులు, రామరాజు, బూత్ అధ్యక్షులు చిట్టిపోలు వెంకటేశం, చెరుపల్లి కృష్ణ, గన్నవరం నాగరాజ, పున్నా అరుణోదయ, నలపరాజు నిమ్మల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కోడి బ్రదర్స్



**చండూర్ జూన్ 7 (ప్రజా జ్యోతి ):** చండూర్ పట్టణ కేంద్రంలోని ఈద్గా దగ్గర దువా లో పాల్గొని ముస్లిం సోదరులకు అలాయి బలై తో ఈద్ ముబారక్ చెప్పారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా కోడి. గిరిబాబు, డా. కోడి శ్రీనివాసులు వారితో పాటు మాస కృష్ణ, బెల్లంకొండ శేఖర్, బోడ. విజయ్, పొట్టిపాక. శ్రీను, పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దలు మొలిసాబ్ ముజహిద్, ఖమర్రు, ఖలీల్, సాధక్, ముజ్జు, హైమద్, జావీద్, ఎజస్, నిరంజన్, వహీద్, లతీఫ్ పాషా, పెద్ద జమీల్,గౌస్, రాజీద్దీన్, రహీం బాబా, సాబెర్, ఎక్కబల్, చంద్ పాషా, చిన్న జమీల్, రషీద్, షేరిఫ్, జాఫర్, సజ్జు, బషీర్, నసీర్ పాషా, సర్వర్, అజిమ్, బాబుల్, అలీమ్, అదిల్, రఫీ, ఇమ్రాన్, జావీద్, అలిం, నజీర్, తదితర యువకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్

పలుచోట్ల ప్రార్థనలలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**మిర్యాలగూడ, జూన్ 07,( ప్రజాజ్యోతి ):** నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లింలు బక్రీద్ (ఈద్-ఉల్- ఆదా)ను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. పెద్దలకు కుర్బానీ సమర్పించుకున్నారు. తమకు తోచినంతలో పేదలకు సహాయం చేశారు. మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం ఈద్గా వద్ద ముస్లింల ప్రార్ధనలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. వారికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రవక్త ఇబ్రహీం త్యాగానికి గుర్తుగా జరుపుకునే బక్రీద్ ను ముస్లింలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. అనంతరం చిన్న మస్జిద్ కమిటీ అధ్యక్షుడు ఆఫీజ్ పాషా ఇంటికి వెళ్లి ఈద్ ముబారక్ తెలిపి వారితో కలిసి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి కె. రాజశేఖర్ రాజు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు క్రికెటర్ జానీ, ఇలియాస్ ఖాన్, దేశిడి శేఖర్ రెడ్డి, జావీద్, కొమ్ము శ్రీనివాస్, గోదాల జానకిరామ్ రెడ్డి, పాతూరి శరత్, కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

ఎండి ఫాతిమా జహంగీర్



**చిట్యాల జూన్ 7 ( ప్రజా జ్యోతి):** త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఎండి ఫాతిమహ జహంగీర్ అన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో ఆయన నివాసంలో ఆయనను పలువురు కలిసి బక్రీద్ శు భాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ ప్రవక్త ఇబ్రహీం భక్తి భావాన్ని విశ్వాసాన్ని సమాజానికి ప్రబోధిస్తుందన్నారు. ఈ పండుగ రోజున అల్లాకు ఇష్టమైన ఆచారం ఖుర్బానీ ఇవ్వడం అన్నారు. పండుగలోని పరమార్థం జంతువులను బలివడమే కాదని హృదయంలోని స్వార్థం అహంకారం భౌతిక ఆసక్తులను త్యాగం చేసి అల్లాకు దగ్గరవడమే అన్నారు. స్తోమత ఉన్న ప్రతి ముస్లిం తన సంపాదనలో కొంత త్యాగం చేసి పేదల ఆకలి తీర్చడం మానవత్వాన్ని వెలుగులోకి తేవడమే అన్నారు. ముఖ్యంగా రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పూర్వ వైభవం రాబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి జాహిద్,ఎండి ఆసిఫ్ పలుగు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 98మహిళ ఎస్సైతో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

**ఖమ్మం :** విధినిరవహణలో వున్న కల్లూరు పోలీస్ స్టేషన్ మహిళ ఎస్సై హరిత తో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. తల్లాడ గ్రామానికి చెందిన రాయల రామారావు తో పాటు కొంతమంది యువకులు శుక్రవారం సాయంత్రం మద్యం మత్తులో కల్లూరు పట్టణం ఎన్నెస్పీ క్రాస్ రోడ్డులోని చౌదరి హోటల్ వద్దకు వచ్చి గొడవ చేస్తున్నారని హోటల్ యజమాని అయిన మాగంటి బోసుబాబు కల్లూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదుచేయగా క్రైమ్ నెంబరు 102/2025 ఐ/బ 329(4), 296(ఎ), 79, 189 (2) తీ/లి 190 ఃఔా కేసు నమోదు చేసి, అట్టి కేసు విచారణ నిమిత్తం ఘటన ప్రాంతానికి ఎస్సై వెళ్తున్న విషయాన్ని తెలుసుకున్న రాయల రామారావు,తన అనుచరులతో మరల హోటల్ వద్దకు వచ్చి సాక్ష్యాలుగా ఉన్న హోటల్ సిబ్బందిని మరియు యజమానిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినట్లయితే ఇబ్బందులకు గురి చేస్తానని హోటల్ నడవనివ్వనని హోటల్ ముందు కుర్చీ వేసుకుని కూర్చుని న్యూసెన్స్ చేస్తున్నాడనే సమాచారంతో ఎస్సై తన పోలీస్ సిబ్బందితో హోటల్ వద్దకు వెళ్ళగా ఎస్సై ఎదురుగానే రాయల రామారావు ఏరాము తో పాటు అతని అనుచరులు మద్యం మత్తులో గొడవ చేస్తున్నారని, వారిని అక్కడి నుండి పంపించి కేసు విచారణ చేయాలనే ఉద్దేశ్యంతో ఎస్సై గారు వారిని పంపించే ప్రయత్నం చేస్తున్న క్రమంలో రాయల రామారావు ఏ రాము మరియు అతని అనుచరులు డ్యూటీలో ఉన్న మహిళా అధికారి విధులకు ఆటంకపరుస్తూ దౌర్జన్యంగా దాడి చేసి బెదిరింపులకు దిగారని తెలిపారు. ఈ నేపథ్యంలో కల్లూరు ఎస్సై ఫిర్యాదు మేరకు అతీ.నినీ-103/2025 ఐ1బ 74, 189, 191 (2), 195, 132, 351(2) 2/2 190 ఃఔా. ూవవ 7 (1) మరో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## అగ్రవర్ణ కుట్రలకు బలవుతున్న బీసీ పారిశ్రామిక వేత్తలు

### రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అద్యక్షులు ఆర్. కృష్ణయ్య

**హైదరాబాద్ :** అగ్రవర్ణ కుట్రలకు బీసీ పారిశ్రామిక వేత్తలు బలవుతున్నారని రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అద్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేసారు. సమాజంలో బీసీల ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో జరుగుతున్న పురోగతిని సహించలేక కొందరు అగ్రవర్ణ వ్యక్తులు కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. శనివారం ప్రెస్ క్లబ్ లో హైదరాబాద్ బిసి సంక్షేమ సంగం అద్యక్షులు బూపేష్ సాగర్ ఆద్వర్యం లో జరిగిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ తాజాగా, బీసీ పారిశ్రామికవేత్తల విజయం ఓర్చలేని విధంగా, కొందరు బీఆర్ఎస్ నేతలు, వారి అనుచరులు ఒక ఏథనాల్ పరిశ్రమపై చట్ట విరుద్ధంగా దాడికి పాల్పడ్డారు. ఇది యావత్ బీసీ వర్గాల అభివృద్ధిపై దాడిగా భావించాల్సి వస్తుందన్నారు. "బీసీలు పరిశ్రమల రంగం లో అభివృద్ధి చెందుతూ, పారిశ్రామిక యజమానులుగా ఎదుగుతున్న సమయంలో, కొంతమంది అగ్రకులాలవారు ఈ మార్పును జీర్ణించుకోలేక కుట్రలకు దిగుతున్నారు. ఇది వెనుకబడిన తరగతుల ఎదుగుదలపై నిర్వహిస్తున్న మానసిక దాడి" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ దాడిలో పాల్పడిన వారిపై చట్టబద్ధంగా చర్యలు తీసుకొని, బాధిత పరిశ్రమలకు న్యాయం జరగాలనీ, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట నిఘా విధించాలనీ డిమాండ్ చేశారు. దేశ సమగ్రాభివృద్ధికి అడ్డుగా నిలిచే సామాజిక?ఆర్థిక అసమానతలను అధిగమించేందుకు ఈ తరహా చట్టవిరుద్ధ చర్యలకు కఠినంగా ఎదురొద్దామని బీసీ సంక్షేమ సంఘం ఆహ్వానం పలుకుతోంది అని అన్నారు. ఈ సమావేశం లో నీల వెంకటేష్, ర్యాగ రమేష్,అనంతయ్య,సి.రాజందర్,చ్కన్ద చెకర్ గౌడ్,జక్కుల వంశీ, నిమ్మల వీరన్న , రాజ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్యాబినెట్‌లోకి ముగ్గురు!?

-మొదటిపేజీ తరువాయి

మంత్రులతో మంత్రివర్గ విస్తరణ చేపట్టనున్నట్లుగా తెలుస్తుంది. ఆరు మంత్రి పదవులు ఖాళీలు ఉండగా ప్రస్తుతం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ (మాల), మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ (మాదిగ), మక్తల్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి (ముదిరాజ్) బిసి ల కు మాత్రమే ప్రస్తుతం మంత్రివర్గ విస్తరణలో క్యాబినెట్ మంత్రులుగా అవకాశం లభించినట్లుగా తెలుస్తుంది. ఎన్నో ఆశలతో ఎదురుచూస్తూ వస్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఈ జరిగే మంత్రి వర్గ విస్తరణలో నిరాశే ఎదురైనట్లుగా తెలుస్తుంది. ఈ మంత్రివర్గ విస్తరణతో మునుగోడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు నిరాశే ఎదురవుతున్నట్లుగా తెలుస్తోంది. పలు సామాజిక కోణాల దృష్ట్యా ఈసారి రెడ్డి సామాజిక వర్గం నుంచి ప్రస్తుతానికి ఎవరికి అవకాశం కల్పించలేదనట్లుగా తెలుస్తుంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, మరో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి తదితరులు పోటీపడుతున్నట్లుగా ఇప్పటికే ప్రచారంలో ఉన్నది. కుల సామాజిక వర్గాలను సమన్వయం చేసుకుంటూ, అందరికీ అవకాశం కల్పించాలనే దృక్పథంతో ఏఐసీసీ పెద్దలు ప్రస్తుతానికి మూడు మంత్రి పదవులను మాత్రమే భర్తీ చేస్తున్నట్లుగా తెలుస్తుంది. త్వరలో మరో మూడు మంత్రి పదవులను భర్తీ చేస్తారని తెలుస్తుంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరులు మాత్రం రేపు మధ్యాహ్నం ముగ్గురు మంత్రులు ప్రమాణ స్వీకారం చేసే సమయానికే రాజగోపాల్ రెడ్డికి కూడా మంత్రిగా అవకాశం వస్తుందని ప్రమాణ స్వీకారం చేస్తారని ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

**జమ్మికుంట :** పేద ప్రజలకు ఉండడానికి గూడు నీడ ఏర్పాటు చేయడమే తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న అన్నారు. జమ్మికుంట మండలంలోని నగురం గ్రామానికి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు తొమ్మిది ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న స హాజరై నగురం గ్రామానికి చెందిన అంతటి సంతోష్, కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా శనివారం రోజున ఇల్లు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ముగ్గుపోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న మాట్లాడుతూ గత బిఆర్ఎస్ 9 సంవత్సరాల ప్రభుత్వము హయాంలో ఏ ఒక్క నిరుపేద ప్రజలకు ఇల్లు కట్టించి ఇచ్చిన పాపాన పోలేదని అప్పటి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి పేద ప్రజల సమస్యలు తెలుసుకొని తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 13 నెలల వ్యవధిలోనే తెలంగాణలోని ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని హుజురాబాద్ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడానికి కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్



బాబు, లకు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూర సంపత్ రావు, యువజన కాంగ్రెస్ నగురం గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సంపత్, నగురం మాజీ సర్పంచ్ అంతటి విమల, సమ్మయ్య, చెరుకు దేవేందర్, పోల్సాని శ్రీనివాసరావు, కవ్వంపల్లి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు...